క్లుప్తంగా

టీడీపీకి గట్టిషాక్



ప్రణయ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రాగులపాడు టీడీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడులో తెలుగుదేశం పార్టీకి గట్టిషాక్ తగిలింది. సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాగులపాడుకు చెందిన సింగిల్ విండో మాజీ డైరెక్టర్, టీడీపీ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కురుబ రాము, ఆనంద్, ఎగ్గిడి శివ, మరో 30 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. జనసేన పార్టీ నాయకుడు లాలుస్వామి వైఎస్సార్‌సీపీలో చేరాడు. వీరికి యువనాయకుడు ప్రణయ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు.

వైభవంగా కల్యాణోత్సవం

ఉరవకొండ: స్థానిక మల్లేశ్వరస్వామి రథోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం స్వామి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. ఉదయం స్వామికి రుద్రాభిషేకం, గంగపూజ నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామికి అభిజిత్ లగ్నం నందు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం ఉత్సవ మూర్తులను వీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు.

అనారోగ్యంతో వలంటీర్ మృతి



ఆర్.శిల్ప (ఫైల్)

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట సచివాలయ వలంటీర్ ఆర్.శిల్ప (32) అనారోగ్యంతో సోమ వారం మృతి చెందింది. వివరాలు.. వీరాపురం గ్రామానికి చెందిన శిల్పకు శ్రీధరఘట్ట కు చెందిన సతీష్‌రెడ్డితో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. కొద్ది రోజులుగా కేన్సర్‌తో బాధపడుతున్న శిల్ప.. సోమవారం ఉదయం మృతి చెందింది. అందరితో కలిసి మెలసి ఉండేది. ఎంపీపీ పద్మ, సర్పంచ్ యోగేశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఐదేళ్లలో రూ.3,500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం
- పార్ట్‌టైం ఎమ్మెల్యే కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి
- నామినేషన్ బహిరంగ సభలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి



కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న విశ్వేశ్వరరెడ్డి



నామినేషన్ వేసి ర్యాలీగా వస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఐదేళ్ల జగనన్న పాలనలో నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేశాం.. రూ.2,500 కోట్లు సంక్షేమ పథకాలకు, మరో వెయ్యి కోట్లు అభివృద్ధి పనులకు వెచ్చించినట్లు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఉరవకొండలో ఎమ్మెల్యే అభ్యర్థిగా విశ్వేశ్వరరెడ్డి తన నామినేషన్‌ను అట్టసంగా దాఖలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నామినేషన్‌కు వేలాదిగా తరలిరావడంతో ప్రధాన రహదారులన్నీ జనంతో కిక్కిరిశాయి. మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రజలు ఉత్సాహంతో కదిలారు. ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జేసీ కేతన్‌గార్గ్‌కు నామినేషన్ పత్రాలను అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి అందించారు. అనంతరం కవితా హోటల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ మాట్లాడారు. 14 ఏళ్ల పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పనిచేసిన కేశవ్ నియోజకవర్గ సమస్యలను పట్టించుకోలేదని, కనీసం ప్రజా సమస్యలపైన సీఎంకు కూడా ఒక్క అర్జీ కూడా ఇవ్వలేదన్నారు. కేశవ్ కేవలం ప్రజలను మభ్యపెట్టడం, రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లతో గెలిచే ప్రయత్నం చేశాడన్నారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలకు పార్ట్‌టైం ఎమ్మెల్యే వద్దు అని ఓటుతో బుద్ధి చెప్పబోతున్నారన్నారు. ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. యువనేత ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ కేశవ్‌కు ఇవే చివరి ఎన్నికలు కావాలన్నారు. ప్రజలను మరోసారి మభ్యపెట్టి గెలిచే ప్రయత్నం చేస్తున్న అతన్ని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో యాదవ, రజక కార్పొరేషన్ చైర్మన్లు హరీష్‌యాదవ్, మీసాల రంగన్న, ఆర్టీసీ రీజినల్ చైర్ పర్సన్ మాల్యంతం మంజుల, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ పాల్గొన్నారు.

జోడు లింగాలకు ప్రత్యేక పూజలు

కూడేరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి సోమవారం కూడేరులోని శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. నామినేషన్ పేపర్లను జోడు లింగాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ పురోహితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ నేతలు ఉన్నారు.



నామినేషన్ ర్యాలీలో నృత్యం చేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



జై జగన్ అంటూ జెండాపట్టిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



నామినేషన్‌కు హాజరైన ముస్లిం మహిళలు

నేడు గడేకల్లులో విశ్వ ఎన్నికల ప్రచారం

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు, కడదరబెంచి, ఎస్.తిమ్మాపురంలో గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఇంటింటా ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, కన్వీనర్ బసన్న సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.



నామినేషన్ వేసే ముందు పెన్నహోబిలం నృసింహుడిని దర్శించుకున్న విశ్వ దంపతులు



నామినేషన్‌కు తరలివచ్చిన కార్యకర్తలు



ప్రణయ్‌రెడ్డితో ఆనందాన్ని పంచుకుంటున్న కార్యకర్తలు,నాయకులు



నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు

ఓటే వజ్రాయుధం

కూడేరు: స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని స్వీప్ నియోజక వర్గ నోడల్ ఆఫీసర్ రామ్మోహన్, మండల నోడల్ ఆఫీసర్ ముస్తఫా కమల్ బాషా తెలిపారు. సోమవారం ఓటు హక్కు వినియోగంపై అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ప్రధాన రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజశేఖర్, ఏఓ విజయకుమార్, సూపరింటెండెంట్ నాగభూషణ్ రెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, సచివాలయ, ఐకేపీ, వైద్య, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సజావుగా నామినేషన్

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం రెండు సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ తరఫున అమిలినేని సురేంద్ర బాబు నామినేషన్ పత్రాన్ని ఆర్డీఓ రాణీసుస్మితకు అందించారు. రెండో నామినేషన్ అమిలినేని సురేంద్ర భార్య అమిలినేని రమాదేవి ఒక సెట్ నామినేషన్ వేశారు.

ఎన్నికల మస్కట్ డిజైన్‌లో ప్రతిభ

శెట్టూరు: ఎన్నికల మస్కట్ డిజైన్‌లో శెట్టూరు కేజీబీవీ టీచర్ షాలినీకుమారి, ఏడుగురు విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వీరిలో బయాలజీ టీచర్‌తోపాటు కీర్తన, సంయుక్త, తులసి, గంగోత్రి, సంజన, గౌతమి, సుప్రియ, స్నేహలత, అమృత కలెక్టర్ వినోద్‌కుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ నెల 18న మస్కట్ డిజైన్ కాంపిటీషన్ నిర్వహించారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి

బొమ్మనహాళ్: ప్రజా సమస్యలు తీరాలన్నా..సంక్షేమం కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి, ఫ్యాను గుర్తుకు ఓటేసి తన తండ్రి మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా, శంకరనారాయణను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, లోకేష్, రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, కందేపల్లి రమేష్, వెంకటాక్షి పతిరెడ్డి, పరమేశ్వర, లాలుసాబ్, రమేష్, సంజప్ప, యువరాజ్‌స్వామి, ఫొటో బసవరాజు, జీ.ఎం. నాయుడు, మారుతి, బుజ్జి, సురేష్, వెంకట్‌రెడ్డి, హనుమేష్, సూర్యప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బసప్ప,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



పార్టీలో చేరిన వారితో మెట్టు గోవిందరెడ్డి



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మెట్టు యశోదమ్మ

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో ఆర్వో కరుణకుమారికి ఓ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు ఆయన దశభుజ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్వో కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా మెట్టు విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో గొప్ప ప్రజానేతగా ఎదిగారన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, చేదోడు, విద్యాకానుక, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీవిద్య, నాడు-నేడు ఇలా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా పథకాలు అందించారన్నారు.

చంద్రబాబుకు ఏం చెప్పాల్లో అర్థం కాలేదు..

రాజకీయాల్లో నాలుగు దశాబ్దాల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు.. ఆయన పాలనలో ఏ ఒక్క పథకమైనా ప్రజల్లో నిలిచిపోయేలా ఉందా? అని మెట్టు ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో పేదలకు 650 హామీలు ఇచ్చాడు.. అందులో ఆరు పథకాలైనా అమలు చేయలేకపోయారన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చాయని పేదలు గుర్తుకు వచ్చారన్నారు. రాయదుర్గంలో కాలవ ఆడే కల్లిబొల్లి నాటకాలు ఎలాంటివో ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 25న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలసి భారీ ర్యాలీతో వచ్చి నామపత్రాలు సమర్పిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ, కణేకల్లు మండల కన్వీనర్లు ఆరవ శివప్ప, ఆలూరు చిక్కన్న, అడ్వకేట్ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల శివా పాల్గొన్నారు. నామినేషన్ కౌంటర్ వద్ద డీఎస్పీ బీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణ, రూరల్ సీఐలు శ్రీనివాసులు, ప్రసాద్‌బాబు భద్రత ఏర్పాటు చేశారు.

చెరువుదొడ్డిలో తెలుగుదేశం పార్టీకి బిగ్‌షాక్

రాయదుర్గం: నియోజకవర్గంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో భారీగా చేరుతున్నారు. సోమవారం గుమ్మఘట్ట మండలం చెరువుదొడ్డికి చెందిన 50 వాల్మీకి కుటుంబాలు టీడీపీని వీడి జయంతి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బోయ తిప్పేస్వామి, మాతేశ్, బోరన్న, సోమన్న, రవి, ప్రకాష్, గాదిరి పాలయ్య, శివన్న, రాజేష్, చంద్ర, ఓబన్న, పాలాక్షి, పాలయ్య, ఆంజనేయులు, అంజినప్ప, తిప్పక్క, యశోదమ్మ, రుద్రక్క, సన్నక్క, ఈరన్న, సావిత్రి, రాజన్న, గాదిరయ్య, మారన్న, పాలయ్య, పూజారి, ఓబన్న, శశికల, రుద్రప్ప, వారి అనుచరులను మెట్టు పార్టీలోకి ఆహ్వానించారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 30వ వార్డులో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్ గోరంట్ల ఉష, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వైజాగ్ రిబ్కా, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

20 కుటుంబాల మహిళలు చేరిక ..

పట్టణంలోని 14వ వార్డులో దాదాపు 20 కుటుంబాల మహిళలు సోమవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారిని మెట్టు యశోదమ్మతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప సాదరంగా ఆహ్వానించారు.

అధికారమివ్వండి.. బీటీపీని పూర్తి చేస్తాం

- రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, పార్టీ నేత ఉమా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కంబదూరు: త్వరలో జరగబోవు ఎన్నికల్లో గెలిపిస్తే బీటీపీని పూర్తి చేసి, తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. ఈనెల 24న ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. మండలంలోని కర్తనపర్తి, కొత్తూరు, డి.చెన్నేపల్లి, రాళ్ల అనంతపురం, కురాకులపల్లి, అయ్యంపల్లి, చెన్నంపల్లి, అచ్చంపల్లి, కోటగుడ్డం, ఒంటారెడ్డిపల్లి, జల్లిపల్లి, మంద, కుర్లపల్లి, మేళ్లకుంట, రాళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోడ్ షో నిర్వహించారు.

గతంలో కాంట్రాక్టర్... ఇప్పుడు దేరా బాబా:

గతంలో కాంట్రాక్టర్‌గా పని చేసిన వ్యక్తి నేడు టీడీపీలో కళ్యాణదుర్గం టీడీపీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చాడని రంగయ్య అన్నారు. దేరా బాబా అవతారంలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని దోచుకునేందుకు డబ్బు సంచులతో వస్తున్నాడన్నారు. ఇలాంటి దేరా బాబాలను నమ్మకూడదని పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడు సూచించారు. టీడీపీ అభ్యర్థి డబ్బు సంచులతో వస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి జరగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ ధనవంతుల డబ్బుకు దాసోహం కాకూడదన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర జానపద, నృత్య అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు, విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవిందు, హనుమంతరాయుడు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి పెన్నోబులేసు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీలు భీమేష్, తిమ్మారెడ్డి, నాయకులు తిమ్మరాయుడు, అమర్, దొణస్వామి, బిక్కిహరి, చందన శివాజీ, సత్తి, సర్పంచులు శివ, మంగమ్మ, చంద్రశేఖర్, ఎంపీటీసీలు మారెన్న, మీ సేవ కుమార్, సోమశేఖర్, బసప్ప, నాగరాజు, నరేంద్ర, వైస్ సర్పంచు శ్యామంత్‌రెడ్డి, మాజీ సర్పంచు ఆదెప్ప, నాయకులు నరేష్, వేణు, వెంకటేశులు, రవి, తిమ్మ, పరమేష్, ప్రసాద్, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కంబదూరు: టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. మండలంలోని యర్రమల్లేపల్లిలో సోమవారం టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడు సమక్షంలో 33 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో అందేపల్లి రామాంజనేయులు, కుర్లపల్లి మంజునాథ్ చౌదరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



రాళ్ల అనంతపురంలో రోడ్ షో నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్: ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం అని తలారి రంగయ్య సతీమణి తలారి ఉషా అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో తలారి ఉషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జిన్నా మల్లికార్జున , తిమ్మారెడ్డి, శంకర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనలో పూల నాగరాజుకు అవమానం



పూలనాగరాజును తోసేస్తున్న దృశ్యం

రాయదుర్గం: ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనలో బీసీ నేత, జెడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజుకు అవమానం జరిగినట్లు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారుతోంది. చంద్రబాబు జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యే పదవులు వాల్మీకులకు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నా..మరో వైపు అణచివేత ధోరణి అవలంబిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కణేకల్లులో ఇటీవల చంద్రబాబు పర్యటించగా, పార్టీ సీనియర్ నేత పూల నాగరాజు కలవడానికి వెళ్తే ఆయన్ను సెక్యూరిటీతో తోసివేయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇది చూసిన వారంతా ఇదేం తీరయ్యా బాబూ..బీసీ నేతకు అవమానం ఏంటి? అంటూ చర్చించుకుంటున్నారు. వాల్మీకుల్లో స్థానికంగా బలమైన నాయకుడికే ఈ బంగపాటు ఎదురైతే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏమిటని పూలవర్గం మండిపడుతున్నట్లు సమాచారం. సీనియర్ నాయకుడినే కనీసం రోడ్‌షోలో వాహనం ఎక్కించలేదని చెప్పుకుంటున్నారు. ఇటీవల లోకేష్ చేపట్టిన యువగళం సభలోనూ వేదికపైకి ఎక్కించే విషయం లోనూ అవమానం జరిగినట్లు అప్పట్లో పెద్ద దుమారం చెలరేగింది.

24న నామినేషన్‌కు తరలిరండి

కళ్యాణదుర్గం: ఈ నెల 24న నామినేషన్‌కు తరలిరావాలని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోమవారం పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తున్నట్లు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

కళ్యాణదుర్గం రూరల్: ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని పాలవాయి, ఈస్ట్ కోడిపల్లి, ముద్దినాయనపల్లి, గోళ్ల, బోరంపల్లిలో పోలీసులు, కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రూరల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ వెంకటస్వామి, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుమిత్, సబ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్, రాజన్ త్యాగి, కేంద్ర బలగాలు పాల్గొంన్నారు.

సంక్షిప్త సమాచారం

కూడేరు: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవని సీఐ శివరాముడు హెచ్చరించారు. సోమవారం రాత్రి ఆయన తన సిబ్బందితో కలిసి కమ్మూరు గ్రామంలో పర్యటించారు. ప్రజలతో సమావేశమై మాట్లాడారు. ప్రతి గ్రామంపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు.

ఘనంగా సంగమేశ్వరుడి ఉత్సవాలు

కూడేరు: కూడేరులో వెలసిన జోడు లింగాల శివపార్వతుల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. సోమవారం రాత్రి వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఐరావత వాహనంపై పార్వతీ పరమేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. **వలం**

టీర్లు రాజీనామా

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో గ్రామ వలంటీర్లుగా పనిచేస్తున్న పార్వతి, రూపదేవి, శాన్వి, లింగేశ్వరి, మోహన్, రాజేష్, లింగప్ప, రుద్రముని, అనీల్, నాగరాజు, ఓబులేసు సోమవారం రాజీనామా చేశారు.

24కర్ణాటక మద్యం పట్టివేత

గుమ్మఘట్ట: గోనబావిలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న కురుబ సిద్దన గౌడను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అతని నుంచి 24 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

‘పది’లో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పరిధిలోని మొత్తం 10 పాఠశాలల్లో 924 మంది విద్యార్థులకు గాను 723 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (78.24 శాతం) సాధించారు. వీరిలో 521 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 403 మంది బాలురు ఉన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో చరిత 589 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచి శభాష్ అనిపించింది. జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన స్వప్న(585), బీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన వైష్ణవి(585), మోడల్ స్కూల్‌కు చెందిన తేజశ్రీ(585) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కళ్లీమఠం మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన రవితేజ (584) మూడో స్థానంలో నిలిచాడు. జడ్పీ బాలికోన్నత పాఠశాలలో అర్షియా (579), ఆసియా (578), దీపశ్రీ (568), తనూజ (566), జువేరియా కౌసర్ (565), మోడల్ స్కూల్‌లో జిగ్నేష్ (582), కేజీబీవీలో దీక్ష (568), రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో అజయ్(533), సుమయబాను (519), కళ్లీమఠంలో మునీంద్ర (570), తేజస్విప్రసాద్ (560) ఉత్తమ మార్కులు సాధించారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 9 పాఠశాలల్లో 528 మంది విద్యార్థులకుగాను 391 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓలు నాగమణి, రామచంద్ర తెలిపారు.

ఉరవకొండ: మండల టాపర్‌గా ఉరవకొండ పార్కు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న వెల్డర్ ఖాదర్‌బాషా, సాబీరా దంపతుల కుమార్తె జీ.హుస్నా 568 మార్కులు సాధించి, టాపర్‌గా నిలిచింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులం పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణులయ్యారు. 559 మార్కులతో జెస్సీ మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. కొనకొండ్ల బీసీ బాలుర గురుకుల పాఠశాల టాపర్‌గా సాకే వంశీ (577), కుమార్‌రెడ్డి (575), దిలీప్ (571) మార్కులు సాధించారు.

బెళుగుప్ప: నరసాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని యు.అశ్విని 547 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచింది. కాలువపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.కీర్తన 545 మార్కులతో ద్వితీయ స్థానం, గుండ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏఆర్ స్పందనరెడ్డి 539 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిందని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు.

కంబదూరు: మండల వ్యాప్తంగా 508 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 376 మంది ఉత్తీర్ణత సాధించారు. హరిచరణ్ రెడ్డి 572 మార్కులతో మండల టాఫర్‌గా నిలవగా 567 మార్కులతో షఫియాబాను ద్వితీయ స్థానం, 565 మార్కులతో వరుణ్ తేజ్ తృతీయ స్థానంలో నిలిచారు.

కణేకల్లు: కణేకల్లు మోడల్ స్కూల్‌కు చెందిన గోపిచంద్ 573/600 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా ఇదే స్కూల్‌కు చెందిన తనుష్ 570/600 మార్కులతో సెకెండ్ టాపర్‌గా నిలిచాడు. మండలంలో మొత్తం 954 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 718 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. షేక్షావలి 580, అభినవ్ సాయి 576, అభిరామ్ 569, కీర్తి 567, షేక్ షారూక్ 566 మార్కులు సాధించారు. కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల మొత్తం 306 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 217 మంది పాసయ్యారు.

కూడేరు: కూడేరు మండల వ్యాప్తంగా మొత్తం 319 మంది విద్యార్థులకుగాను 224 మంది ఉత్తీర్ణులయ్యారు. కూడేరు హైస్కూల్‌కు చెందిన గోవర్ధన్ రెడ్డి (పి.నాగిరెడ్డి పల్లి గ్రామం) 578 మార్కులు, పూజశ్రీ 567 మార్కులు సాధించి మండల ప్రథమ, ద్వితీయ టాపర్‌గా నిలిచినట్లు ఎంఈఓ చంద్రశేఖర్, హెచ్ఎం శ్రీదేవి తెలిపారు.

బొమ్మనహాళ్: మండలంలో 757 మందికిగాను 559 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ మల్లికార్జున తెలిపారు.

శెట్టూరు: మండలంలో 445 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. అందులో 333 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

బ్రహ్మసముద్రం : పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 480 మంది పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కుందుర్పి: మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి కిరణ్‌కుమార్ అత్యధికంగా 571 మార్కులు సాధించి, స్కూల్ టాపర్‌గా నిలిచాడు. జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మౌనిక అత్యధికంగా 566 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది.

విడపనకల్లు: మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలో 582 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 375 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ తెలిపారు.

వజ్రకరూరు: మండలంలో మొత్తం 586 మందికిగాను 327 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి కె.యశ్వంత్ 560 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. కొనకొండ్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎం.యషశ్విని 553 మార్కులతో ద్వితీయ స్థానం, కేపీ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి బాలునాయక్ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.



రాయదుర్గం: స్వప్నను అభినందిస్తున్న హెచ్ఎం జయప్రద, ఉపాధ్యాయులు



చరిత, ఏపీ మోడల్ స్కూల్ (589)



స్వప్న, జడ్పీ బాలికల హైస్కూల్ (585)



వైష్ణవి, బీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్(585)



రవితేజ, కళ్లీమఠం మున్సిపల్ హైస్కూల్(584)